సీతమ్మ, కొటికలపూడి

లేడీ జేన్ గ్రే

చెన్నపురి, 1904

Record no. 306

Sitamma, Kotikalapudi

Lēdī jēn grē

Cennapuri, 1904

Record no. 306

## Bibliographic Record Target

సీతమ్మ, కొటికలపూడి.
లేడీ జేన్ గ్రే / ఇది శ్రీమతి కొటికలపూడి సీతమ్మచే రచియింపఁబడినది.- 2. కూర్పు.- చెన్నపురి : చింతామణి ముద్రాక్షరశాల, 1904.
12 p. ;20 cm.
Record no. 306

Sītamma, Koṭikalapūḍi.
Lēḍī jēn grē / idi Śrīmati Koṭikalapūḍi Sītammacē raciyimpaṁ̐baḍinadi.- 2. kūrpu.- Cennapuri : Cintāmaṇi Mudrākṣaraśāla, 1904.
12 p. ;20 cm.
Record no. 306

శ్రీ

# లేడీ జేన్ గ్రే.

---

ఇది

శ్రీమతి

కొటికలపూడి - సీతమ్మ చే

రచియింపఁబడినది.

రెండవకూర్పు.

చెన్నపురి:

శ్రీ చింతామణీ ముద్రాక్షరశాలయందు

ముద్రింపఁబడినది.

1904.

శ్రీ

# లేడీ జేన్ గ్రే.

ఇది

శ్రీమతి

కొటికలపూడి - సీతమ్మ చే

రచియింపఁబడినది.

రెండవకూర్పు.

చెన్నపురి:

శ్రీ చింతామణీ ముద్రాక్షరశాలయందు

ముద్రింపఁబడినది.

1904.

# లేడీ జేన్ గ్రే.

ఉ. శ్రీకరుఁ డైనయీశ్వరుఁడు చిన్మయమూర్తి మహానుభావుఁ డీ
లోకమునందు సర్వమున లోపల వెల్పల నిండి సర్వదా
యేకసమానవత్సలత నెల్లజనావళిఁ బ్రోచుదాత తా
నాఱవ నిల్చి నాకృషిని వర్ధిలఁ జేయునుగాక యెప్పుడున్.

ఉ. మానవతీలలామలను మన్ననతోఁ జదివింప వారికిన్
జ్ఞానము గల్గునన్ తలఁపు జ్ఞానవిహీను లెఱుంగలేక స
న్మానధనంబు దొంగిలిరి మానినివిద్య నశింపఁ జేసి వే
ఱానినదుర్గుణావళుల నొక్కట విద్యయె రూపు మాపుఁగా. 2.

ఆ. ఇట్టివిద్య మరల నీకాలమందును। దెలువలరును గల్గఁ జేసినట్టి
మనుజవరుల కే నమస్కృతిఁ జేసెదఁ। గరయుగంబు మోడ్చి పరమభక్తి. 3.

సీ. స్త్రీవిద్య నభివృద్ధిఁ జేయఁ బూనినవారిపాదపద్మములకుఁ బ్రణతి చేసి
పుణ్యాత్ము లగువారిపూర్ణావ్రతనుగూర్చి పొగడఁజాలమి లోన మిగులఁ గుంది
మానినీతిలకమౌ మగువ హూణాంగన 'లేడిజేన్‌గ్రే' యనుదేమచరిత
విద్యావిహీనలై వివిధదురాచారపాశావళులచేత బద్ధ లగుచు
జ్ఞాన మెఱుఁగని మనదేశమానినులకుఁ। దెలియఁబఱిచిన లాభంబు కలుగు నచెడు
తలఁపు గల్గుటచేఁ జెప్పఁదలఁచి వినయ।పూర్వకముగాఁగ నుడువంగఁబూనితి నిట.

ఉ. తప్పు లనేకముల్ గలవు తప్పక నన్ను క్షమింపరయ్య ము
న్నెప్పుడు వ్రాసి నే నెఱుఁగ నేవిధ మైనకథాదికంబులన్
జెప్పఁగ నేల కోవిదులు చేడియలుం గృపఁ జూడకుందురే
తప్పుల నెల్ల నొప్పులుగఁ దా మొనరింతురుగాక పండితుల్. 5.

క. తప్పుల నెల్ల క్షమింపను। దప్పని భారంబు పండితసమితిపై నే
నిప్పు డిదె మోపి చరితము। చెప్పుటకు నుపక్రమింతుఁ జేడియలారా. 6.

తే. పూర్వ మింగ్లాండునం దున్నపొలఁతులందు। మిక్కిలి ప్రసిద్ధిఁ గాంచినమీననేత్ర
చరిత పెంచి చెప్పఁగ నాకు శక్తి లేమి। సంగ్రహముగాఁగఁ దెలిపెద సతులు వినుఁడి.

ఆ. పదియునైదునూర్లపై ముప్పదేడైన। యబ్దమున జనించి యతివ మిగుల
గారవమునఁ బెరుఁగఁగాఁ జూచి జను లెల్ల। మంచిబాల యనుచు నెంచుచుంద్రు.

క. మున్నూఁ డుల్లక్రిందట। సన్నుతగుణశీల యగుచు సద్వంశమునం
దెన్నికగ జనించిన యా। కన్నియకథ చెప్పెదానఁ గరుణ న్వినుఁడీ. 9.

క. ఘనుఁ డగు 'హెన్రీగ్రే' యను। ననఘాత్మున కీమె పుట్టి యతిబాల్యమునం
దెన్నలేని సర్వసుగుణములను గాంచెను నీమెఁబోలు లలనలు గలరే? 10.

తే. 'ఎనిమిదవహెన్రి' యను రాజునకుఁ జెలియ। లగు పొలఁతికూఁతుకూఁతురైనట్టి యతివ
'లేడిఫ్రాన్సెసుబ్రాండ'న్ లేమ యీమె। జనని యై తనరారెను జనులు మెచ్చ. 11.

తే. కాన రాజవంశమున కీకంబుకంఠి। మిక్కిలి సమీపబంధువై యెక్కుడైన
కీర్తి గాంచియుఁ దుద కయో యార్తిఁ గోడ। మరణదండనమును గాంచె మగువలార.

క. కారణ మీ బాంధవమై। వారిముణి వనిపె నకట నాకంబునకున్
గూరిమి వినఁదగు నీకథ। సారసదళనేత్రలార సాంతముగాఁగన్. 13.

ఉ. ఈయమ చిన్నిప్రాయమున నింపు జనింపఁగ విద్య నేర్చి యా
ప్యాయము నొందఁ గోరుటను బాగుగఁ దండ్రి యెఱింగి వేగమే
పాయని ప్రేమతో గురునిపాలికిఁ దోడ్కొని పోయి బాలికన్
న్యాయ మెఱింగి వర్తిలఁగ నౌనయవిద్య నొసంగుఁ డంచనెన్. 14.

క. అని యిట్లు ప్రభుఁడు పల్కఁగ। విని సద్గురువర్యుఁ డాత్మ విపులానందం
బునఁ బొంగి తనదు నేర్పున। వనితను జనవింపు ననుచుఁ బల్కెను వేడ్కన్. 15.

క. పలికిన సద్గురువర్యుని। పలుకులు కర్ణముల సోఁకఁ బరమానందం
బాలయుఁగ నోజలకును నా। కలికిని దా నప్పగించి ఘనుఁ డతఁ డేగెన్. 16.

క. కూరిమి గలగురుసన్నిధి। నారమణి ప్రమోద మంది యతిభయభక్తిన్
ధీరమతి యగుచు విద్యను। గారవమున జనులు పొగడఁ గఱచుచు నుండెన్. 17.

ఆ. తల్లిదండ్రు లచటఁ బిల్లల నెప్పుడు। తమదుబోధమీఱి తప్పుత్రోవ
నడవకుండునట్లు వయభయంబులు చూపి। మంచిమార్గమువనె యుంచుచుంద్రు.

తే. వార లందఱికన్న నీవనజనేత్ర। జనని జనకుండు కాఠిన్యజనిత మైన
కోపమును జూపు చెప్ప డీకొమ్మ నధిక। దండన మొనర్చుచుందురు తరుణులార.

ఆ. అట్లు తల్లిదండ్రు లధికదండనఁ జేయ। బాలికాలలామ భావమందుఁ
జింత యనెడుమాట నుంతైనఁ జొరనీక। విద్య నేర్చుచుండె వేడ్కతోడ. 20.

ఉ. చూచితిరే కులాంగనలు సుందరి కుండినయోర్పు శక్తినిన్
యోచన చేసి మీర లిఁక నొప్పుగ విద్యమహత్త్వ మెట్టిదో



చూచి సమస్తసౌఖ్యములఁ జూఱఁ గొనుం డిదె వేఁడెదన్ మిమున్
నీచగుణంబు లన్నిటిని నీరస మొందఁగఁ జేయు విద్యయే. 21.

ఆ. తల్లిదండ్రు లెంత దండించువారైన। విద్య చెప్పుగురువు విదితదయుఁడు
గాన నీమె కట్టికష్టంబు లేకుండ। బోధఁ జేయు నతఁడు బుద్ధు లెల్ల. 22.

క. అమహానీయునికృప చేఁ। గోమలి సదసద్వివేకగుణనిధి యగుచున్
భామలసద్వర్తనకు। న్నేమయి మార్గప్రదర్శిని యనన్ వెలసెన్. 23.

క. ఒజ్జలసన్నిధిఁ బాసిన। నజ్జలరుహపత్రనేత్ర యతిదుఃఖిత యా
సజ్జనులఁ బోలుబంధువు। లిజ్జగమునఁ గానరారు హెచ్చినప్రీతిన్. 24.

క. జననీజనకులు తనకుం। జన విద్యాక పెంచుకతనఁ జదువుటయందే
యనయముఁ గాలముఁ గడపుచు। వనజేక్షణ వృద్ధి నొందెఁ బ్రతిదివసంబు 25.

ఆ. తెలివితేటలందుఁ జెలువంబునందును। నామె కీడు లోకమందుఁ జెడ
రెండుఁ గాన రా రటందు రచ్చటిజను। లేమి చెప్పెదాన భామకీర్తి. 26.

తే. వనిత ఫ్రెంచి లాటిన్ గ్రీకుభాషలైన। మూడువిద్యలయందును ముఖ్యముగను
మిక్కిలి ప్రవీణతను బొంది మెలఁగుచుండి। గానవిద్యనుకూడఁ దాఁ గాంచె నహహ!

క. క్రోషాకుట్టును నేర్చెను। భాషాజ్ఞానంబునందు బహుసుతి కెక్కన్
దోషావళి నెడఁబాసెను। భాషాపతి పొగడఁ గలఁడె భామిని నేర్పున్ 28.

చ. పలునయవిద్యలం దెలిసి బాగుగఁ దాఁ బదునాలుగేండ్లకే
కులగురు వైనయాఘనునికూర్మి జనించెడుబోధచేత నీ
కలికి సమస్తసౌఖ్యశుభకారణ మాఁ జదు వంచు నెంచుచున్
వెలుపలి కెన్నఁడున్ జనదు వేటకుఁ బోయెడివారితోడుతన్. 29.

క. 'రాజర్ ఆస్కా' మనునొక। భూజనసుతపండితుండు బుధవర్యుం డీ
రాజీవాక్షి తెలివిఁ గని। పూజితమతి యౌనటంచు బుద్ధిని దలఁచెన్. 30.

సీ. సకలవిద్యలయందు సామర్థ్యమును గల్గి గర్వవిరహితయై గానిపించె
గ్రీకుభాషను దాఁ దదేకాదరముతోడఁ జదువుచు సంతుష్టహృదయ యయ్యెఁ
దనయీడుబాలికాతతిలోన నెంతయు జను లెన్నఁదగు మహాసాధ్వి యయ్యె
'మార్క్విసాఫ్ డోర్సెట్టు' మహిపతి కెంతయు సత్పుత్రి యవుటచే సంతతంబు
మోద మొదవరించుచుండు నామోహనాంగి। జన్మమే జన్మ మాఁ గాక చదువు లేక
సార్థకము గానిజన్మంబు సత్యముగను। క్ష్మాతలమునఁ గేవలపశుజన్మ మగును. 31.

ఆ. మగవతండ్రి యైన 'మార్క్విసాఫ్ డోర్సెట్టు'। అవనివిభునియొక్క యన్న లిద్ద
రేకకాలమందు నేకు లార్తిని బొందఁ। గాలవశత నొందు కారణమున. 32.

తే. పడఁతిజనకుండు 'సఫోకు' ప్రభుతఁ బడసె। గౌరవాధిక్యమును బొంది ధీరమతిని
గొంతకాల మీరీతిని గొదవ లేక। రాజ్య మేలెను జనలోకపూజ్యుఁ డగుచు. 33.

క. 'డ్యూకాఫ్ నార్తంబర్లం'। డాకాలమునందు బాలుఁ డౌరాజునకున్
బ్రాకటగతిఁ బ్రజ నేలెడు। నాకరణి రొయిఁటింగ సాయ మనయముఁ జేసెన్. 34.

క. రాజగు 'ఎడ్వర్డె'ప్పుడు। తేజము చెడి యుండు నొక్కతెవు లుండుటచే
నాజాడఁ దెలిసినంతనె। భూజను లిఁక బ్రతుకఁ డనుచుఁ బొగిలిరి ఖరముగన్.

సీ. వ్యాధిచే మిక్కిలి బాధితుం డైనట్టి యెడ్వర్డు మృతి నొంద నెట్టు లైనఁ
దనసుత రాణిగా నొనఁగూర్పఁగా నెంచి 'సఫోకు'ప్రభువు దా నంతసమునఁ
దగినసద్వరున కీతరుణి నీయఁ దలంచి మిత్రబృందముతోడఁ బుత్రి పెండ్లి
వార్తఁ జెప్పిన వారు వనజాక్షి పెండిలి వీక్షింపఁ గోరుచు వేడ్కతోడఁ
బ్రభునిఁ గన్గొని పల్కిరీపద్మముఖిని। మంచిగుణవంతునకు నిచ్చి యుచితముగ
వేగఁ గళ్యాణ మొనరించు వేడు కలర। వనుడు నాప్రభుగ్రామణి యాత్మయందు.

క. 'నార్తంబర్లండుప్రభువు'। కీర్తివిభూషణుఁడు సఖుఁడు కృతమతి సమ్య
గ్వర్తనుఁడు కోర్కి దీరిచి। యార్తిహరుఁ డగు నని తలఁగి యాతని కనియెన్.

ఆ. మిత్రవర్య నాదుపుత్రిని నీసూను। వకు నొసంగఁ దలఁచి వాను సుమ్ము
దీని కియ్యకొమ్ము తిరముగా నిఁక వారు। రాజ్య మేలఁ గలరు పూజ్యు లగుచు. ౩౮

ఆ. నీకుమారునకును నాకూఁతు నర్పించి। పెండ్లిచేయువాఁడఁ బిదప రాజు
కాలవశత నొందఁగా నెట్టు లైనను। రాణి యగునుజుమ్ము రమణి ముందు. 39.

క. రాజునసహోదరి యగునా। రాజీవదళాక్షి 'మేరి' రాజ్యంబునకున్
దాఁ జనకుండఁగ యత్నము। భూజననుత మనము చేయఁ బూనఁగ వలయున్ 40.

ఆ. బాలుఁ డైనరాజు బహువిధమాటలఁ। జిక్కఁ గలఁడు వేఁయుచింత మాని
మరణశాసనమున మన'లేడిజేన్ గ్రేకు'। రాజ్య మిచ్చునట్లు వ్రాయు మనుచు. 41.

క. భూపతి నొడఁబఱిచిన మన। కాపద యింతయును లేక యన్నిట సుఖముల్
దాపయి యుండుట నిక్కము। నాపలుకులు విశ్వసింపు నరనుతచరితా. 42.

క. అని ప్రభువు పల్కుపల్కులు। విని యాతం డిట్టు లనియె వినయముతో నో
యనఘాత్మ తమనుబోధను। విని యూరకయుండ నేను వెఱ్ఱినె వినుమా. 43.

ఆ. నాదుశక్తికొలఁది నరనాథునకుఁ జెప్పి। యిష్టసిద్ధి కొఱకుఁ గష్టపడుదుఁ
గానఁ దాము కోరుకరణి నాసుతునకుఁ। దమకుమారి నిండు ధన్యచరిత. 44.

క. అని పల్కి తనదుడెందం।బున నానందమునఁ బొంగి భూమీశునిఁ గ
న్గొన నేగెఁ జెడుగుణంబుల। కనయము సంసర్గదోష మను వౌనుగదా. 45.



ఆ. కపటబుద్ధి నేగి కన్గొని 'యెడ్వర్డు'। భూమిపాలు నతఁడు బుద్ధియందుఁ
దలఁచివచ్చినట్టి తత్కార్యలాభంబు। కోరి వేఁడె నప్పుడు కూర్మితోడ. 46.

ఆ. బాలుఁ డౌట కాక పటుశోగి యౌటచే। మాయమాట లనుచు మది నెఱుంగ
లేక వ్రాసి యిచ్చె 'లేడిజేన్ గ్రే' పేరఁ। దనదురాజ్య మెల్లఁ దక్షిణంబ. 47.

క. తనకోర్కి సఫల మౌటను। మనమున సంతోష మంది మందిరమున కే
గెను శుభలగ్నంబునఁ దన। తనయునకును బెండ్లిఁ జేయఁ దలఁచినవాఁడై. 48.

ఆ. 'గిల్డుఫోర్డుడడ్లికిని' 'లేడిజేన్ గ్రేకుఁ'। బెండ్లి యయ్యె జనులు ప్రీతితోడఁ
జూచి సంతసింప జూను నెలను జాల। వైభవమున బంధువర్గ మలర. 49.

ఆ. పదియునైదునూర్లపైని నేఁబదిమూడ। వబ్దమునను బెండ్లి యుచితముగఁ
జరగుసమయమందు జననాథుఁ 'డెడ్వర్డు'। కట్న మంపెఁ దాను ఘనత మీఱ. 50.

చ. సుగుణములందు దివ్య మగుసుందరరూపమునందు భేదమే
మగపడకుండుదంపతుల నందలివారలు ప్రీతిఁ జూచుచుం
డగు బలి యందు రందఱును ధన్యులు వారలెపో ధరిత్రియం
దగణితభాగ్యసంపదల కన్నిటికంటె సుకీర్తి మే లగున్. 51.

చ. సతి పతి యిద్ద ఱీగతిని సామ్యము లేనిదయాంతరంగులై
యతులితభోగభాగ్యముల కన్నిటి కంటెను జ్ఞానవిత్త మే
గతిఁ బరికించి చూచినను గన్నులపండువఁ జేయు నంచు స
న్మతిఁ దలపోయుచు చిర్వురును మానక విద్య పఠింతు రెప్పుడున్. 52

తే. కొలఁదికాల మీరీతిని గోర్కె లలరఁ। బడఁతియును ప్రాణనాథుండుబహువిధముల
సంతసంబున నుండ నాసకియ యత్త। యామె కింగ్లాండు రాణి వౌదనుచుఁ దెలిపె.

క. ఆమాట వినినవెంటనె। కోమలి దుఃఖంబుచేతఁ గుములుచు మదిలో
స్వామీ యదియే మని తన। మామకు నత్తకును మాఱు పలుకక యుండెన్. 54.

క. 'మేరీ'కక్కగురాజ్యపు। భారము నా కేల యనుచు బహువిధముల నా
నారీరత్నము మదిలో। సారెకు వగఁ బొంద వ్యాధి సంభవ మయ్యెన్. 55.

ఆ. కాన నామె నపుడు గాలిమార్పునకునై। వేరునగరమునకు వేగమునను
బొమ్మటంచు వెజ్జు సమ్మతంబుగఁ జెప్ప। నేగె లండ నప్పు డిందువదన. 56.

తే. పయనమైపోవుతఱిని నాపద్మగంధి। భర్తయును మామ తండ్రియుఁ బడవ యెక్కి
తోడ నేతెంచి దుఃఖించుకొమ్మ నప్పు। డూరడించుచు లండను జేరి రపుడు. 57.

సీ. లండను కేతెంచి దండియౌ నొకకోటలో మందిరంబందు లేమ సునిధి
యార్తి నొందఁగ నీక యామెతండ్రియు మామ బహువిధప్రియములు పలుకుచుండు

రన్యాయముగ రాజ్య మపహరించుట రోసి కోమలిదుఃఖంబు ఘోర మయ్యెఁ
గావున రోగంబు కడుశీఘ్రముగ హెచ్చి యంత కంతకు బాధ యధిక మైన
సౌఖ్య మెడఁబాసి పొగిలెడుసమయమందు। మరణ మొందె 'నెడ్వర్డ'నుమాట తెలిసి
రాజ్య మేలంగ రమ్మని రమణితోడఁ। దండ్రి చెప్పంగ భీతిచేఁ దల్లడిల్లె. 58.

ఆ. ఒడ లెఱుంగకుండఁ బడి నేలపైఁ గొంత। వడికి లేచి మిగుల వంత నొందఁ
గన్ను లెఱ్ఱ నయ్యెఁ గమలాక్షి కప్పుడు। తెల్ల నయ్యె మోము తెలివి చెడెను. 59.

క. ఆసమయమందు దేవుని। నాసరసిజనేత్ర వేఁడె నతిభక్తిని సిం
హాసన మెక్కిన నా కే। గాసియు రాకుండఁ గరుణఁ గావుమి యనుచున్. 60.

ఆ. ఏను రాజ్య మేలు టే న్యాయ మగు నేని। నీతిమార్గమందు నిలిచి ప్రజల
[illegible]రీతిఁ జూచి యేలున ట్లొనరింపు। దేవ యనుచు వేఁడెఁ దెలివ మఱియు. 61.

ఆ. పరమపురుషుఁ డీశ్వర మేళుఁ బ్రార్థించి। ధైర్యమూని మదిని దరుణి తాను
దండ్రిగారియాజ్ఞఁ దప్ప నేరక రాణి। యగుట కొప్పుకొనియె నట్టితఱిని. 62.

సీ. రాజ్యంబునకు నీమె రాణిగా వచ్చుటఁ బౌరజనుల్ విని తమబుద్ధియందు
'మేరి'హక్కుగువట్టియీరాజ్య మిప్పుడు పరులయేల్బడికిఁ బాల్పడియె నయయొ
యిటువంటియన్యాయ మెటులైనఁ దొలఁగింప మారకుండుట యనుచిత మగును
కావున మన మెల్లఁ గలిసి 'మేరి' వచ్చి పీఠ మెక్కుటకునై ప్రీతిఁ గోరి
రాజ్ఞిఁగా నామెఁ జాటించి రాజ్యమునకు। 'లేడిజేన్ గ్రే'ను దొలఁగింపలేక యున్నఁ
బౌరుషము లేదు మన కని పౌరవరులు। చింతఁ జేయుచు నుండి రాసీమయందు.

ఆ. ఇట్లు జనుల కెల్ల నిష్టంబు లేకుండు। వేల యందు నేమొ యెల్లయెడల
నీమె మామ యేరి కిష్టుండు గాకుండు। కారణమునఁ జేసి కలిగె నీడు. 64.

ఆ. ఇదియుఁ గాక యీమె యింగ్లాండునకు రాణి। యగుచుఁ బీఠ మెక్క నర్హురాలు
కాకయుండుకతన లోకు లెల్లరుఁ గూడి। రాజుసోదరిఁ దగ రాణిఁ జేసి. 65.

క. ఇల నేలు 'మేరి' యనుచును। బలుకుచు జయఘోష మిడిరి ప్రజ లొక మొగి నా
పలుకులు వినినంతట నా। కలికికి నిట్లనియెఁ దండ్రి కడుదుఃఖముతోన్. 66.

క. అమ్మా నీ విఁక నీరాజ్యమ్మును విడువంగ వలయు హర్షము తోలఁగం
జుమ్మా దైవంబునకున్। సమ్మతి లేకుండ నేది సమకూడదుగా. 67.

క. అని జనకుఁ డానతిచ్చిన। విని కోమలి యిట్టు లనియె వినయముతోడన్
నను రాజ్య మేలు మని మీ। రనుమాటను వినుటవలన నాపద కలిగెన్. 68.

క. కానిండు జరిగిపోయిన। దానికి మన మేమి చేయఁ దగము గదా స
త్త్వానార్హుఁ డైనదేవుని। మానక భజియించు టొకటె మనపని నుండీ. 69.



క. అని ధైర్యమునను జేడియ। మనమున నున్నట్టిచింత మగిడిచి యుండన్
వనితామణి యగు 'మేరి'। చను దెంచెను రాజ్యమునకు సంతోషమునన్. 70.

ఆ. పోయినట్టిహక్కుఁ బొందఁ గల్గితి నని। సంతసంబు నొంది సకియ తనదు
రాజ్య మపహరించి రాణి కాఁ దలఁచిన। పడఁతి నప్పుడు బాధపఱుప నెంచి. 71.

తే. ఇపుడు చేసె రాజద్రోహ మీమె యనుచుఁ। బని చెఱగా రాగృహమునందుఁ బడఁతిఁ బెట్ట
రాజ్ఞి యంతఁ దదాజ్ఞచే రాజభటులు। వేగఁ గొనిపోవ 'జేన్ గ్రే'యు నేగ వెంట.

ఆ. పాప మయ్యె యీమెభర్తయు నంతటఁ। బట్టుకొనఁగఁబడుచు భటులచేత
నతివ యుండుచోటి కావలఁ జెఱసాల। నుంచఁబడియె నతఁడు నొక్కచోట. 73.

సీ. సతియును బతియు నీగతిఁ జెఱసాలలో శిక్షార్హులుగ నుండి చిన్నవోయి
తమపైని మోపినతప్పిదంబును దమ రొప్పుకొందు మటంచుఁ జెప్ప చోకట
నారాణి తమ కెన్ని యాపదల్ గలిగింప నుంతైన మదిలోనఁ జింతఁ బడక
బరమాత్ము నెప్పుడు భక్తితోఁ గొల్చుచు నొండొరుల్ దూరస్థై యుండఁగాను
వీరి కిర్వురికినిఁ గూడ 'మేరి'వలన। మరణదండన గల్గు నన్మాట తెలిసి
పడఁతిబంధువు లందఱు బహువిధముల। నార్తి నొందుచు నుండి రాయవసరమున.

క. 'మేరీ'రాణీ యొకపుడ్ డీ। నారీరత్నమున కామె నాథునకును దా
నేఱపునఁ జెప్పి పంపెను। చేరఁడి నామతమునందుఁ జెఱుప నటంచున్. 75.

ఆ. వార్త పంపి మరలఁ బండితోత్తములతో। నాతి తనదుమతము నమ్ముటుల
బోధ చేసి వేగఁ బోయి రండని చెప్ప। నేగి వార లిట్టు లెంతి కనిరి. 76.

క. అమ్మా రోమన్ మతమును। సమ్మతితో నమ్మితేని సతతంబును నీ
కిమ్మహి సౌఖ్యము లబ్బును। బిమ్మట మోక్షంబు గల్గుఁ బ్రీతిని వినుమా. 77.

క. అని యాపండితసత్తము। లనుమాటల నాలకించి యతివ ప్రమత మా
నిని వారితోడఁ బల్కెను। వినుఁడీ మన్మతము నేను విడువ నటంచున్. 78.

క. ప్రాటెస్టాంటుమతం బిపు। డేటికి నే విడువ వలయు నీమతమునకున్
సాటియె రోమన్మత మని। మాటికి వాదించి పంపె మానిని వారిన్. 79.

ఆ. అతివవాదము విని యాను గాదన లేక। పండితు లటనుండి బయలుదేఱి
చిన్నవోయి మిగులఁ జింతాక్రాంతులై వచ్చి। 'మేరి' కిట్టు లనిరి మెల్లఁగాను. 80.

మత్తకోకిల. అమ్మ మీ రనుపంగ వేగ మె యామె యున్నెడ కేగి యో
యమ్మ నమ్మవె మామతం బని యార్తితో నుతిఁ జెప్పఁగా
నమ్మఁ జాలను మీమతం బని నాతి యెన్నియొ నీతులన్
మమ్ము మన్నన చేసి చెప్పెను మంజుభాషలతోడుతన్ 81.

క. అని వారు చెప్పఁగా విని। తనమతము నిరాకరించె దరుణి యటంచున్
ఘనరోషంబున 'మేరీ'। వనితకు నాథునకు నొక్క వార్తను బంపెన్. 82

సీ. మరణదండన మీకు మాన్పింపవలెనని బహువిధంబులఁ బాటుపడితిఁ గాని
మీరు చేసినతప్పు మిక్కుటం బగుటచే దప్పదయ్యెను మీకు ముప్పు నేఁడు
చెఱనుండి గొనిపోయి శిరములు ఛేదింప శిక్ష యిప్పుడు విధించితిని మీకు
ననుచును సందేశహరులచేతను జెప్పి పంచిన నట్టిదుర్వార్త వించుఁ
బడఁతియును ప్రాణనాథుండుఁ బరితపించి। మరల ధైర్యంబుఁ గైకొని మనమునంగు
భక్తవరదునిఁ దలఁచుచు భక్తితోడ। శోకవిరహితులై యుండి రేకమతిని. 83.

సీ. ఆసమయంబున నంగనామణి తనజనకుని కొకలేఖ వినయమునను
వ్రాసె నోతండ్రి మీవలన నే సౌఖ్యముల్ గాంచుటకును మాఱు కష్ట మొదవెఁ
గాని మీ రింకనైన గాసి నొందఁదగ రేమి వలదునుఁడీ చింత వదల వలయు
నెప్పుడైనను జావు తప్పనిదే కదా దానికై చింతింపఁ దగునె మనకుఁ
గాన శోకంబు నొందక మానసమున। సర్వకారుణ్యుఁడైనయాస్వామి నెపుడు
భక్తిఁ గొల్చుచు నుండుఁడీ పరముగల్గు।నిహమునను దుఃఖములు నశియించు ననుచు.

సీ. రాణిపేరను గూడ వ్రాసి పంపెను లేఖ నధికనమ్రతతోడ నతివ యపుడు
వెలఁదిరో నా కిప్డు విధియించినట్టియీమరణదండన నాయమయుగు వాడు
బంధువర్గం బెల్ల బహువిధంబులఁ జెప్పినందుచే రాణిగా నుండ నను
సమ్మతించితిఁ గాని నెమ్మనంబున రాజ్య మపహరింపఁగ లేశమైనఁ దలఁపు
లేదు గావున ననుఁ బట్టి యాదిదేవుఁ। డధికశిక్షను గావింపఁ డని తలంచి
పాపభీతిని విడిచి యాపాపహరుని। గొల్చుచుండుదు మోక్షంబుఁ గోరి యనుచు.

ఉ. ఆయమభర్త పంపె నొకయార్తికరం బగువార్త నత్తఱిన్
బ్రేయసి నిన్నుఁ జూచుటకుఁ బ్రీతి జనించె మనంబులోన నా
కాయము వీడులోపలను గన్గొనఁగా వలె నీదురూపమున్
వేయివిధాల నిన్నిపుడు వేఁడెదఁ జుమ్మి యటంచు దీనతన్. 86.

సీ. తన్నుఁ జూడఁగఁ గోరి తనప్రాణనాథుండు పంపినయావార్త పడఁతి వినుచుఁ
బ్రాణేశ మనల రేపటిదినంబందు మరణము నొందింపంగ రాణి తనదు
భటుల కాజ్ఞాపించెనఁట యిట్టిసమయంబునందుఁ జూచితి మేని డెందమందు
దుఃఖ మత్యధికమై దుర్భరంబుగఁ దోఁచుఁగావున ననుఁ జూడ భావమందుఁ
గోరి చింతింప కవయంబుఁ గోర్కు లొసఁగు। దీనబాంధవుఁడైనయాదేవదేవు
నమ్మి కొలిచిన దుఃఖముల్ నాశ మొందు।ననుచు లేఖను వ్రాసె నాయతివ పతికి.



తే. అంత మఱుదినంబందు నాయతివ కాంతు। నకు శిరశ్ఛేద మొనరించుటకును భటులు
వెంటఁ గొనిపోవుటను నొరగంటఁ జూచె। బాలకజ్జలగుండ నాసకియ తాను. 88.

ఆ. చూచి తనదుచేయి యూఁచి యోప్రియనాథ। చింత వలదు మనము శీఘ్రమునను
బరమునందుఁ గూడి తిరమగుసుఖమును। బొందఁగల మటంచుఁ బొలఁతి పల్కె. 89.

తే. పలికి పతియొద్ద సెలవొంది పడఁతి దుఃఖ। మోర్చుకొనలేక పరితాప మొందెనపుడు
చిన్నప్రాయంబులోన నే యెన్నరాని। కష్ట మొదవెను బాప మీకాంత కకట.

ఆ. అంత నొక్కగంట కింతినిగూడను।ప్రాణహాని చేయ భటులు వేగఁ
దోడుకొనుచుఁ బోవుత్రోవలో దననాథు। శవముఁ గనులఁజూచె సకియ యపుడు.

ఆ. భర్తశవముఁ జూచి బహుదుఃఖమును బొందెఁ।గాని యతఁడు ధైర్య మూని చింత
మాని మేను విడుచుమాట నెవ్వరో చెప్పఁ। గొంతవంత విడిచెఁ గొమ్మ తాను. 92.

సీ. ఆసమయంబునం దధికభక్తిని దేవదేవునిఁ బ్రార్థించెఁ దరుణ తాను
ప్రాణనాథుం డిట్లు ప్రజలచే శిక్షింపఁబడి కష్టమునకుఁ బాల్పడినఁ గాని
పరలోకమునను నీవరకృపాధికతచే రక్షింపవే సర్వరక్ష యతని
లోకానుభవ మేమి లేక బంధువు లాడుమాట వింటెని గాని మాయ లెఱుఁగఁ
గాన నాతప్పులు క్షమించి కావు మయ్య। పరమపావన సర్వేశ భక్తవరద
సత్యసంకల్ప నిరుపమసాధుపోష। వందనం బిదె సచ్చిదానంద యనుచు. 93.

సీ. తనమదిఁ దోఁచినతలఁపుల నెల్లను ముగ్ధ తా నేర్చినయూడుభాష
అను వ్రాసి పల్కుపయుని భద్రముగ నుంచి దండింపఁబడుటకై తరలుతఱిని
కారాగృహమునకుఁ గావలివాఁడైన 'బ్రిడ్జెస్' జను సాధుఁ డొక్కఁ
డున్న మీయాజ్ఞాప్రకారమ్ముగా నేదైన దయుచేయుఁ డని వేఁడఁ దాను వ్రాసి
భద్రముగ నుంచినట్టియాపలక నతని। కిచ్చి యోయన్న నాయొద్ద నింతకన్న
నీ కొసఁగఁ దగినది లేదు నీదుమదిని। నన్ను మఱవంగ వల దని నాతి పల్కె. 94.

తే. అంతఁ దల త్రుంచుచోటి కాయతివ యేగి। జనుల నీక్షించి పల్కె నోయనఘులార
యరయ నేఁబొందునీశిక్ష న్యాయ మగును। గాని యెఱిఁగి చేసినతప్పు కాదుసుండ

తే. తల్లిదండ్రులయాజ్ఞను దప్ప లేక। పరులహక్కగురాజ్యంబుఁ బడయ వలసె
వారిమతముతో వేఁడి వలదు రాజ్య।మనుచుఁ జెప్పుమి యొకటి నాదైనతప్పు.

ఆ. అచటివారితోడ నతివ యిట్లని పల్కి। తప్పు నొప్పుకొనుచుఁ దనదుమదిని
భవవినాశుఁడైనపరమాత్ముఁ జింతించి। ధ్యానమపుడు చేసె దీన యగుచు. 97.

క. ఎఱుఁగక చేసితి నేరము। పరమాత్మా నన్నుఁ జూచి పరమకృపను
స్థిరముగ నమ్మితి నిన్నే। యఱమఱ లేకుండఁ గావు మఖిలాఘహరా. 98.

సీ॥ అని పరంధాముని వినయంబుతో వేఁడుకొనుచు ధీరత్వంబు గూడ నొంద
నీ॥ తా నమ్మిననిజమతంబందలి సూక్తంబు నే పఠించుచు లతాంగి
తల త్రుంచుటకు వధ్యశిలపైని దల మోపి నిశ్చలంబుగ మది నిలిపి యుండ
శిరసు ఛేదింపంగఁ జేతు లాడక ఘటుం డార్తి నొందఁగఁ జూచి యామె పల్కె-
సంశయం బేల యో యన్న జరగఁదగిన| కార్య మిది క్షణంబ నీఖడ్గమునను
నాదుతల త్రుంచి యిఁక నా దయాదిదేవు|సన్నిధిని జేర్చి వేవేగఁ జనుము నీవు. 99.

[illegible]న్నము వానితోడ నామె యిట్లని పల్కి| మరల నా రిహారుని మదిని దలఁచి
తను[illegible]యూనికొనఁగ ఖడ్గంబుతోడను| శిరసు త్రుంచె వాఁడు చిటికలోన. 100.

క. ఆ[illegible]ంబుఁ గని| హాయానిదుఃఖంబు నొంది ప్రజ లెల్లరు న
న్యాయ[illegible]యములోఁ బోయి నను మఁ బలికిరి యెంతున్.

మత్తకోకిల సర్వవిద్యల[illegible] నెంద[illegible]టి లేనిది యయ్యునున్
గర్వ మేమియు లేక వర్తిలెఁ గామినీమణి నిత్య[illegible]
నుర్విలోఁ బదునెన్మిదేండ్లిటు లుండి నాకము చేరె నా
సర్వసద్గుణరాశి సత్కథఁ జాన లెల్లరుఁ జర్వఁడీ. 102.

ఉత్సాహ. చదివి యీ మెరీతి సర్వసద్గుణావళిన్ సదా
మదిని మీరు నిలువ నుండి మంచిమార్గమును నే
ముదముతో మెలంగుచుండి మోక్షదాత యైనయా
సదయుఁ గొల్చి మనుఁడి మీకు సర్వశుభము లబ్బెడన్. 103.

శ్రీ

# భక్తిమార్గము.

ఇది

శ్రీమతి కొటికలపూడి- సీతమ్మచే

రచియింపఁబడినది.

మొదటి కూర్పు.

చెన్నపురి :

శ్రీ చింతామణి ముద్రాక్షరశాలయందు

ముద్రింపఁబడినది.

# భక్తిమార్గము.

క. శ్రీకరుఁడై భువనంబు ల। నేకముఁ బుట్టించి మించి నేర్పునఁ బుణ్యా
[illegible]ండై యెల్లజనుల। నేకప్రేమమునఁ బ్రోచునీశుఁ దలంతున్. ౧.

క. నిండుగ లోపల వెలిఁ దా। నుండి నిరాకారుఁ డనఁగ నొప్పారుచు బ్ర
హ్మాండము లేలెడుదేవుని। నిండుమనంబునను దలఁతు నిశ్చలభక్తిన్. ౨

క. సకలాంతరాత్మమై భువి। సకల సుజనవరులచేత సన్నుతులను గొం
చకలంకస్థితి వెల్గెడు। సకలేశునిఁ గొల్తు నెపుడు సద్భక్తిమెయిన్. ౩.

క. రూపము లేకయె త్రిభువన। దీపంబై వెలుఁగుచుండి దీనుల కెల్లన్
బ్రాపయి నిల్చెడుదేవుఁడు। కాపాడును గాత నన్నుఁ గడుప్రీతి మెయిన్. ౪.

క. భక్తవరదుం డటంచును। భక్తాగ్రేసరులచేతఁ బ్రస్తుతిఁ గను నా
ముక్తిప్రదుఁ డగుపరుఁ డను। రక్తిని నన్నెపుడుఁ గాచి రక్షించుత వేన్. ౫.

క. వ్రాయఁ గడంగితి నే నా। ప్యాయనము నొసంగునట్టి భక్తివిషయమై
ధీయుతగుణు లగు పండితు। లేయెడఁ గరుణించి తప్పు లెన్నకుఁ డిందున్. ౬.

క. నాతోడిచెలువ లెల్లరుఁ। జేతోమోదంబుతోడఁ జేకొని యెపుడున్
బ్రీతినిఁ జదువుచుఁ దమచెడు। చేతల విడిచెద రనుచు రచించితి దీనిన్. ౭.

క. అసమర్థురాల నంచును। బసిప్రాయము లోన నున్నపడఁతుక నంచే
నిసుమంతైనను జంకక। యసదృశమగుకార్యమునకు నడుగిడితిఁ జుఁడీ. ౮.

క. ఇందలితప్పులు కోవిదు। లందఱును దయార్ద్రహృదయులై క్షమియింపన్
వందనములు సలిపెద దయఁ। జెందింపుఁడు మదిని భ్రాతృశేఖరులారా! ౯.

క. ననుఁ బండితులు క్షమించెద। రని మది నిర్భీతి నొంది యమలం బగుభ
క్తినిగూర్చి నుడువఁ దొడఁగెద। వనితామణులార వినుఁడి ప్రమదముతోడన్. ౧౦.

క. హిందూసుందరు లగునా। పొందగు నెచ్చెలులు వినుఁడి పురుషోత్తమునిన్
డెందమున నిలిపి కొలిచి య। మందానందంబుఁ బొందుమార్గము చెప్పుదున్. ౧౧.

క. అనుభవ మత్యల్పంబై। నను వెఱవక తెలిసినంత నాచెలులకు నే
వినిపించుట తప్పా యని। మనమునఁ దలపోసి భక్తిమార్గముఁ జెప్పుదున్. ౧౨.

క. భక్తియె భువిలో నరులకు। ముక్తికి మార్గం బటంచు మును కృష్ణుండా
సక్తి గల విజయునకుఁ దా। యుక్తిని బోధించె భక్తియోగం బెల్లన్. ౧౩.

క. కావున భక్తికి మించిన। దేవేరవును లేదు గాన నీశ్వరునందున్
భావము నిలుపుటకై మన। రావచ్ఛక్తియును జూప సర్వము నుండీ. ౧౪.

క. దినమున కొకగంటైనను। బను లన్నియు విడిచి పరమపావనుఁడును స
జ్జనవినుతుఁడు నగుసామిని। మనమునఁ దలపోయవలయు మన మెల్లరముౝ. ౧౫.

క. ఘనుఁడగు పరమేశ్వరునిన్। మనమున నివసింపఁ జేసి మన్ననతో నా
తని నారాధించినయెడ। ననుపమ మగుపదవి గల్గు నవని జనులకుౝ. ౧౬.

క. ముందు మనవర్తనంబున। నెంగనుఁ జెడు గండ నీక యెల్లరమది కిం
పొందఁగ వర్తించిన మన। మందుదు మటుపైనిఁ బరమ మగుగోప్యంబుౝ. ౧౭.

క. మనశక్యమె చెడు గొకకై। నను నంటక యుండు టనెడునమ్మక మెందుౝ
మనమునఁ జొరనీయక ప్రతి। దినమును మనతప్పు లెల్ల దిద్దుకొనవలెన్. ౧౮.

క. అతిమృదువగు జలబిందువు। ప్రతిదినమును బడఁగఁ బడఁగ రాయియు కరఁగన్
సతతము బోధించిన మన। మతి కరఁగుట దుర్లభంబె మదిఁ జింతింపన్. ౧౯.

క. మనశక్తికొలఁది వర్తన। మును జక్కంబఱచుకొనుచు మోదముతో సా
మిని నారాధించుచు మన। మనుదినమును వృద్ధినొంద నగు నీతిరతిన్. ౨౦

క. ఇటు సత్ప్రవర్తనంబున। కెటువంటికొ అంత గలుగ నీయక సతముౝ
గుటిలత్వహారుని దేవునిఁ। బటుతరమగుభక్తితోడ భజియింపవలెన్. ౨౧.

క. భక్తిని దేవునిఁ గొల్చుచు। యుక్తాయుక్తముల నెఱిఁగి యుర్వినిగల స
ద్భక్తవరులచరితము లా। సక్తినిఁ బఠియింపవలయు సంతస మలరన్. ౨౨.

క. మును పాతివ్రత్యంబున। ఘనమగుప్రఖ్యాతిఁ గన్నకాంతలచరితల్
మనమునఁ దలఁచుచు మన మా। వనితలవలె సంచరింపవలె నెల్లపుడుౝ. ౨౩.

క. దమయంతి చంద్రమతి సీతమ మొదలగుచేడియలకు దైవసహాయ
త్వము గల్గుటచేతను వా। రమలంబగుకీర్తి నొంది రవనీస్థలిలోౝ ౨౪

క. పరమాత్మునిపై నెప్పుడుఁ। బరిపూర్ణం బైనభక్తి ప్రబలకయున్నన్
ధర లోకధర్మం బైనను। జరుగుట దుర్లభము గాదె జనతతికెల్లన్. ౨౫

క. అరివర్గంబుల గెలిచినఁ। బరమాత్ము నెఱుంగుటకును బహుసులభం బౌఁ
దిరముగ నిల్చును జిత్తము। చిరసౌఖ్యం బిచ్చుపదవిఁ జెందుదు మెపుడుౝ ౨౬

క. ఈషణములపై నెపుడు వి। శేషంబగునాస విడిచి శీఘ్రమ మనదు
ర్దోషముల నడఁచినైచిన। భూషింపంబడుదు మిలను బుధవరులచేన్. ౨౭

క. సత్యమె వ్రతముగఁ గైకొని। నిత్యము సద్వర్తనమున నేర్పరు లగుచుౝ
సత్యవ్రత లగుసతులకుఁ। బ్రత్యక్షం బగును గాదె పరమేశుఁడిలన్. ౨౮



క. ఇట్టివ్రత మాచరించిన। యట్టిమహాత్ములకు నిహమునందును వేగం
బట్టువడి సుగుణములు పర। మిట్టిదె యని తెలియు మనుచు నెన్నుదు రార్యుల్. ౨౯.

క. ఈయసిధారావ్రత మా। ప్యాయము గలిగింపఁ జేయుఁ బ్రవిమలమతితోఁ
గాయము తిరమని తలఁపక। న్యాయాన్యాయముల నెఱిఁగి నడచిన మనకుౝ. 30.

క. ఘన మగునంతరాత్మను। గనుఁగొనుటకు మున్ను సర్వగతుఁడైనపరే
శునియెడ నిశ్చలభక్తిని। మనమున నెలకొల్పవలయు మన మెల్లరముౝ. 3౧.

క. ఏసాధనంబులైనను। గాసునకుం గావు భక్తికరణిని భువిలో
భాసిలి సకలజనంబుల। గాసినిఁ బడకుండఁ జేసి కాపాడుటకుౝ. 3౨.

క. సాధనములలోపల సు। సాధనమై వెలయుభక్తిఁ దగుయత్నముతోఁ
గ్రోధము మొదలగుగుణముల। బాధితలము గాక పొందవలె నెల్లపుడుౝ. 33.

క. ఇటువంటిభక్తి కుదిరిన। నెటువంటిశ్రమంబు లేక యీశ్వరు నెందుౝ
దటుకునఁ గనవచ్చును మన। మటమటమున శత్రుజాల మటు ద్రుంచి తగన్. 3౪.

క. శత్రుగణంబులు మనపై। నాత్రంబునఁ గదియకుండ నహరహమునఁ ద
చ్ఛత్రువుల గెలిచి కడఁకఁ బ। విత్రులమై వెలయవలె వివేకముతోడన్. 3౫.

క. పతిభక్తి గలిగి యెప్పుడుఁ। బతియే పరమేశ్వరునకుఁ బ్రతినిధి యనుచున్
సతతము సేవింపుం డని। సతులకు బోధించు ధర్మశాస్త్రము లిలలోన్. 3౬.

క. తనయాజ్ఞ నొక్కచోటనె। యునిచినఁ దనసర్వశక్తి యుర్విజనంబుల్
గనుఁగొన శక్యము కాదని। జనులహృదయముల నెయుంచె స్వామి తదాజ్ఞన్ 3౭.

క. కాన మన మామహాత్ముని। జ్ఞానాధిక్యమునకుఁ గడు సంతసపడుచున్
బూనికతో నెల్లప్పుడు। మానుషధర్మముల జరుప మనకుం జెల్లున్. 3౮.

క. దైవనియోగంబున మన। భావము సన్మార్గవృత్తిఁ బడయుటకై తా
వేవిధముల బోధించెడు। పావన మగునంతరాత్మ ప్రబలును జుండీ. 3౯.

క. ఆయ్యంతరాత్మ చెప్పిన। నెయ్యంబగుపలుకు లెల్ల నెమ్మది నిడి యో
యయ్యా భవదాజ్ఞను మే। మెయ్యెడ విననగల మటంచు నెఱిఁగింపవలెన్. ౪౦.

క. మొదల శ్రమ యంచుఁ దోఁచినఁ। దుదిను పమింపంగ రానితుష్టి నొసంగున్
విదితమగు నసఘులకు ని। త్యుని దీని నుతింపఁ దరమె యవని నెవరికిన్. ౪౧.

క. పెక్కువ్రతముల నొనర్చిన। నొక్కటి సుజ్ఞాన మొసఁగ నోపదు చుండీ
[illegible]క్కని తెఱ వెఱిఁగించెడు। నిక్కం బగుభక్తి గలిగి నెగడుద మెపుడుౝ. ౪౨.

క. పరమ మగుభక్తి రెండ। క్షరములలో నిమిడెఁ గాని ఘన మగుదానిన్
దిర మగుచిత్తముతో నీ। శ్వరుపై నిలుపుటకుఁ జాల శ్రమ యగుఁ జుండీ. ౪౩.

క. శ్రమ యంచుఁ జెనుదీయక। క్రమముగ సద్భక్తి గలుగఁ గలమార్గంబున్
విమలమతి నభ్యసించుచు। నమలం బగుపదవి నొందనగు నెల్లరమున్. ౪౪.

క. ఘనమైనభక్తి కుదిరిచి। కొనుటకు మనచిత్తవృత్తి కుదురక యున్నన్
వినయమునఁ బరమపురుషుని। ననయము వినుతించి సాయ మడుగఁగ వలయున్.

క. దైవము కరుణించిన మన। మావంతయుఁ జింత లేక యకుటిలమతితో
భావింపుచు లోకేశుని। సేవింపఁగ వచ్చు నెపుడు స్థిర మగుభక్తిన్. ౪౬.

క. ఆతనిసాయము గలిగినఁ। బాతకములు తొలఁగి మంచిభక్తి జనించున్
భూతతతులపై నెక్కుడు। ప్రీతియు నుదయించు నీతిరీతులుఁ దెలియున్. ౪౭.

క. సకలాంతర్యామిని మన। మొకనిమిషం బైన మఱచి యుండక యెపుడున్
సకలమున నిండి యుండిన। యకలంకుఁడ మమ్ముఁ బ్రోవు మని వేఁడవలెన్. ౪౮.

క. ఇతరవ్రతములయందును। సతతముఁ గాలంబుఁ గడపుసాధన కన్నన్
బ్రతిదినమును సర్వేశుని। మతి నిల్పెడు వ్రతము సల్ప మనకుం జెల్లున్. ౪౯.

క. పాపాత్ములమై భువిలో। నేపాట్లుం బడు... ...శ్వర మమ్మున్
బాపమునకు వశపఱుపక। కాపాడు మటంచు వేఁడఁగా వలెఁ బరునిన్. ౫౦.

క. స్వార్థపరత్వము విడిచి ప। రార్థపరత్వమున మెలఁగి యైహికసుఖముల్
వ్యర్థ మని తలఁచి జన్మము। సార్థక మగుమార్గ మెల్ల సాధింపవలెన్. ౫౧.

క. స్వామీ నీకన్నను మా। కేమియు గతి లేదు గాన నేవిధి నైనన్
మా మనముల నిలువు మటం। చా మహనీయునకు మ్రొక్క నగు నెల్లరమున్. ౫౨.

క. భావము మలినం బగుటను। భావింపఁగఁ జాలమయ్య భవదంఘ్రుల నో
కోవిదనుత మామది దు। ర్భావము లడఁగింపు మనుచు బతిమాలవలెన్. ౫౩.

క. లెక్కకు నెక్కువ యగు మే। మక్కట యొనరించినట్టి యఘజాలము లో
చక్కనితండ్రి భవత్కృప। నక్కలుషము లడఁపు మనిన నాతఁడు ప్రోచున్.

క. పర మిట్టిది యనుచును మే। మరయక యిహమందుఁ గల్గు నైశ్వర్యము లే
థిర మని చెడిపోతి మయో। పరమాత్మా యనుచు వేఁడి ప్రణమిల్లవలెన్. ౫౫.

క. బల మగునరివర్గము తన। వలలోఁ బడవైచి మమ్ము బాధలఁ బఱుపన్
బిలపించుచుఁ దద్భీతిని। బిలిచితి మని స్వామికడ నివేదింపవలెన్. ౫౬.

క. పరనిందయు నాత్మస్తుతి। జరుపుచుఁ బ్రతిదినమునందు సద్గతిఁ బొందన్
వెర వెఱుఁగ మయ్యయో దేవా। కరుణింపు మటంచు వేఁడఁగా వలెఁ బరునిన్. ౫౭.

క. పరుల కొక మేలు గలిగినఁ। బరిపూర్ణానంద మందవలె నమితలఁపుల్
ఘోరపు సుమీ మామది భవ। హర యమ్ముఁ బరిశుద్ధపఱుపు మని వేఁడవలెన్. ౫౮.



క. జను లెల్లరు సోదరు లం। చని మది నిశ్చయమ్ముఁ జేసి యచ్యుత నిన్నున్
జనకునిగతి భావించెదు। ఘన మగుగుణ మిమ్మటంచుఁ గడు వేఁడవలెన్. ౫౯.

క. ఆపద్బాంధవ మేమే। పాపములోఁ బడి మునింగి బాధలఁ బడఁగా
నోపము సుమి మముఁ బ్రోచుట। నీపని యని వేఁడవలయు నిత్యముఁ బరునిన్. ౬౦.

క. కాలము గడచినకొలఁదిని। మాలో భవభీతి కల్గె మహనీయుఁడ నీ
వేలాగువ నైనను మముఁ। బాలింపు మటంచుఁ బరునిఁ బ్రార్థింపవలెన్. ౬౧.

క. మానవజన్మంబున కవ। మానము గలిగించునట్టిమగువల మయ్యో
జ్ఞానమ్ము మనునది యెఱుంగము। మానక మముఁ బ్రోవు మనుచు మది వేఁడవలెన్. ౬౨.

క. ఒకటఁ బరిశుద్ధి లేకయె। సకలానర్థంబు లొందుచానల మము నీ
యకలంక మైనకృపచే। నకుటిలమతులఁగ నొనర్పు మని వేఁడవలెన్. ౬౩.

క. సృష్టిమహిమలఁ గనుంగొన। స్పష్టం బగు నీదుశక్తిసామర్థ్యము లో
స్రష్ట మమున్ దయఁ గని మా। కష్టము లెడఁబాపు మనుచుఁ గడు వేఁడవలెన్. ౬౪.

క. పామరకార్యంబులయం। దే మేము చరించుచుంటి మీశ్వర నిన్నున్
క్షేమముఁ జింతించునటుల్। మామదిఁ బదిలంబుఁ జేయుమా యన వలయున్. ౬౫.

క. సతతంబు నీదునామా। మృతరసపానం బొసంగు మృతి నైనను స
మ్మతమౌఁ గాక యఘంబుల। కతిమారము తొలఁగువార మనవలె నెపుడున్. ౬౬.

క. ఈశ్వరు ననుగ్రహము గని। శాశ్వత మగుపదవి నొందఁ జాలిన మన మీ
విశ్వమునఁ గలుగుసుఖములు। శాశ్వత మనునిచ్చ నుంచఁజాలము సుండీ. ౬౭.

క. పెఱలు తినవార లనియెడి। కొఱగానటువంటిభేదగుణతతు లెల్లన్
నఱకి పయివఁగ నొనర్పుమి। యఱిముఱి నోపరమేశ యనుచు నర్థింపవలెన్. ౬౮.

క. ఎందఱు బంధువు లున్నను। రెందఱు సఖు లున్నఁ గాని యీభూస్థలి నా
నందము లేదు భవత్కృపఁ। బొందినగతి దేవ యనుచుఁ బొగడఁగ వలయున్.

క. చుట్టములమీఁది భ్రమ లొక। పెట్టునఁ దెగటార్చి సర్వవిధముల నిన్నే
యట్టిటుఁ జెదరనిబుద్ధిని। గట్టిగ మదియందు నిల్పఁ గల మనవలయున్. ౭౦.

క. ఘనుఁడైనభక్తవరదుని। ననయం బీగతిని వేఁడి యాతనికరుణన్
గనినఁ దనంతనె కల్గును। వినయవిధేయతలు మఱి వివేకాదులిలన్. ౭౧.

క. ఆపరమేశునికృప యను। దీపము మనహృదయమందు దీప్తిగ వెలుఁగన్
బాపపుఁదలఁపులు భీతిని। వ్వాపోవుచుఁ దొలఁగుఁ జోరవర్గముపగిదిన్. ౭౨.

క. పాపపుఁదలఁపులు తొలఁగినఁ। దాపున నివసించి సర్వధర్మార్థంబుల్
చూపి హితం బొనఁగూర్చెడు। ప్రాపనఁ దగునంతరాత్మ ప్రత్యక్ష మగున్. ౭౩.

మోక్షప్రదాయకుని మది। వీక్షింపఁగఁ జేయుధర్మవిదుఁడైనమన
స్సాక్షియొనరుచుహితంబున। రక్షింపంబడుదు మాత్మరక్షకునిదయన్. ౭౪

క. ఘనుఁ డంతరాత్ముఁడున్కని। గనుఁగొను తెరు వెల్లఁ దెలియఁ గలిగితిమేనిన్
బని యేటికిఁ గామాదులఁ। గని మది భయ మంది కుందఁగా నెల్లపుడున్. ౭౫

క. మనయంతరాత్మ చెప్పిన। ఘనమగుధర్మార్థములను గడు నమ్రతతో
వినఁ గలిగినపుడె యరిగణ మనలముఁ జొరఁజాలదుఁగాదె యతిభీతిమెయిన్ ౭౬

క. కామాదినీచశత్రుల। నామంబు హరింపఁజేసి నమ్రతతోడన్
సామినిఁ గనఁగల్గిన మన। కేమిట వెత లేక జన్మ మీడేరుఁ జుండీ. ౭౭

క. అంతర్వాణిహితంబుల। నెంతయు శిరసావహించు టెఱిఁగిన మన మ
శ్రాంతము భగవన్మహిమల। స్వాంతమునం దెలియఁగనుట సత్యము సుండీ. ౭౮

క. సుగుణాలవాలుఁ డగు నా। భగవంతునిమహిమ లెల్లఁ బ్రతిదినమందున్
జగమునఁ బరికించిన మన। కగపడుఁ గరతలములోనియామలకమటుల్. ౭౯

క. ప్రత్యక్షమగునమహిమల। నిత్యముఁ జిత్తమున నిల్పి నిజమగుభక్తిన్
సత్యనిరతునకు మన మిల। నత్యంతము శరణుఁజొచ్చి యలరఁగవలయున్ ౮౦.

క. హృదయకమలమున దేవునిఁ। బదిలంబుగ నిల్పి సర్వపరమార్థంబుల్
సదయత నొసఁగం జాలిన। సదయాత్మునిఁ గొలువవలయు సమధికభక్తిన్ ౮౧.

క. ఎన్ని యిహసౌఖ్యములు మన। కున్నను బరమేశుఁ గొలువకుండినయెడ·నిం
కెన్నఁడుఁ గలుగఁగఁబో విల। సన్నుతిఁ గనునట్టియాత్మశాంతియు సుఖమున్ ౮౨.

క. ఇటువంటియాత్మశాంతికిఁ। బటుతరమగుయత్న మూని ప్రబలితిమేనిన్
గుటిలత యెఱుఁగనిమది యను। వటపత్రమునందుఁ బరుఁడు పవళించుఁజుండీ. ౮౩

క. మనమదియుం దీవిధమున। ఘనుఁడగుపరమేశుఁడుంట ఘనతరబుద్ధిన్
గనుఁగొని వినయంబున నా। తనికిం బరిచర్యఁ జేయఁ దగు నెల్లరమున్ ౮౪

క. మనమునను ననతిదూరం। బున వసియించినమహాత్ముఁ బుణ్యశ్లోకున్
వినుతించి యతనిముంగిట। మనస్థితిగతు లిట్లు చెప్పి మనవలెఁ జుండీ. ౮౫

క. అయ్య భవదీయకృపచే। నియ్యిలలో మంచిజన్మ మెత్తియు నిను మే
మెయ్యెడఁ దలఁచుట నెఱుఁగని। యయ్యవసర మరిగె బాల్యమనుదశ యగుచున్

క. ఇటు బాల్యదశ తొలంగిన। నటుపై నిహసుఖము లంద నధికాసక్తిన్
గుటిలపుఁదలఁపులు దలఁచుచుఁ। గటకట నిను మఱచి యుండఁగా మదిలోనన్.

క. జ్ఞానమనుదివ్వెవెలుఁగున। మానస మనుమందిరమున మహనీయుండై
తా నెలకొని ప్రఖ్యాతినిఁ। బూనినయయ్యంతరాత్మ పొడగట్టెఁ దగన్. ౮౮



క. మామది నెలకొని దయతో। నామహనీయుండు సర్వమగుధర్మంబుల్
దా మాకుఁ దెలిపె నహహా। యేమని భవదీయకరుణ నెన్నుదుమయ్యా. ౮౯.

క. ఓదార నీదూతయనం। గాఁదగునయ్యంతరాత్మ కడుఁబ్రీతిని మా
వేదన లడఁపుట కై తా। నోదార్చుచు మాకు నిట్టు లుపదేశించెన్. ౯౦.

క. మానవతీమణులారా। మానవజాతిని జనించి మహిలో మీ ర
జ్ఞానమునఁబడుట యొప్పునె। నేనొనరించెడుహితంబు నెమ్మదిఁ గోరదే? ౯౧.

క. కాలము గడచినకొలఁదిని। గాలాహినిఁబోలి మిమ్ము గ్రక్కున గ్రింగన్
జాలఁ ద్వరపడును మృత్యువు। మేలగు నే పరము మఱచి మెలఁగుట ధాత్రిన్. ౯౨.

క. ఎన్నిదినంబులు మీ రా। సన్నుతగుణశీలు నెఱుఁగఁ జాలక భువిలో
నున్నసుఖములకు లోనై। కన్నులు గప్పుకొని తిరుగఁగలరో చెపుఁడీ. ౯౩.

క. అపరధనమును విడిచిన। నేపునఁ జరియించునట్టియింద్రియవాంఛల్
పాపపుదారికి నీడ్చెడు। నాపై నీక మీరు చేయునది లేదు చుండీ. ౯౪.

క. పతిసుతు లాదిగ మీమీ। హితులను గని ముదము నొంది యీశ్వరు నెపుడున్
మతిఁ దలఁపక యిహసుఖములు। క్షితి శాశ్వత మనుతలంపుచేఁ జెడితి రమో ౯౫.

క. బంధువుల నమ్మి యాశా। బంధంబుల వృద్ధి చేసి బహుమాయలలో
నంధత్వంబునఁ బడి భవ। బంధముఁ దెగటార్పలేని బ్రతుకది బ్రతుకే. ౯౬

క. ఒకసంగతి నైనను మీ। రకటా నిష్కపటవృత్తి నన్యులతోఁ జె
ప్పకయున్న సమయముల నే। నె కదా మిము బాధపఱచి నెగడెడువాఁడన్. ౯౭.

క. పనిలేనియప్పు డైనను। వనితామణులార మీరు వారనిభక్తిన్
వినుతించితిరే యీశ్వరు। ననయము నే నెంతచెప్పినప్పటికైనన్. ౯౮.

క. వల దోమానినులారా। యిలఁ గలసౌఖ్యముల నమ్మి యీశునిమహిమల్
గల నైనఁ దలఁపకుండుట। తెలివిని గనుఁడంచు మీకుఁ దెలిపితిని గదా! ౯౯.

క. వైరు లగుసార్వురను మిము। నేరుపుతో మాయయందు నిలిపినఁ గని నే
సారెకు సన్మార్గస్థితిఁ। గూరిమి బోధింప లేదె కోమలులారా! ౧౦౦.

క. నే నెంత చెప్పినను విన। నీచులు చెప్పినట్టియనృతపుఁబలుకుల్
పూనిక విని చెడిపోతి ర। యో నిక్కపుదారిఁ గాన కుండుట దగునే. ౧౦౧.

క. నిత్యము మీ రొనరించు న। కృత్యంబులఁ జూచి నేను గినుకను మీమీ
కృత్యములఁ దెలుపుచుండఁగ। సత్యము గనుఁగొనక యుండఁ జను నే మీకున్. ౧౦౨.

క. జీవేశ్వరు లిద్దరునుం। భావింపఁగ దేహమనెడిపంజరమందున్
గేవలము నిరాకారులు। గా వెలయుదు రందుఁ బరుఁడు ఘనుఁడై నెగడున్. ౧౦౩.

క. అట్టి పరేశునియాజ్ఞల। గట్టిగ శిరసావహించి కడు నమ్రతతో
నట్టిటుఁ జెదరనిబుద్ధినిఁ। బట్టఁగవలె జీవుఁ డల్లపరునిపదంబుల్ ౧౦౪.

క. జీవుఁడు సృష్టుం డీశుఁడు। జీవాత్మల నెల్ల సృష్టి చేసెడువాఁ డీ
భావము గనుఁగొని దేవుని। వేవిధములఁ బొగడి రెల్లవిద్వాంసు లిలన్. ౧౦౫.

క. ఎల్లచరాచరములఁ దా। నుల్లాసంబునను బ్రోచుచుండెడిసామిన్
గల్లయుఁ గపటము నెఱుఁగని। యుల్లంబునఁ గనుట మీకు నుచితము సుండీ.

క. ఊరూరు దిరుగఁ బనిలే। దారయఁ బరమాత్మఁ డెంను నణువున కణువై
కూరిమిఁ గన్పట్టెడు నా। ధీరునిఁ గనుఁగొన్నవారిదే జన్మ మిలన్. ౧౦౭.

క. అని యంతరాత్మ చెప్పిన। విని ధర్మార్థములను వివరించి కనుం
గొని నినుఁ గొలువఁ గడంగితి। మని పరమేశునకుఁ దెలుప నగు నెల్లరమున్. ౧౦౮.

క. అని భక్తిమార్గపద్ధతి। వినిపించితి నాకుఁ దోఁచువిధమున మీ కో
వనితామణులారా దయ। నను గని యిది చదువవలయుఁ గడుఁబ్రీతి మెయిన్.

క. లలనల మగుమాయభిమత। మిలలో సత్వరముగ ఫలియించుకై మే
ములకుమతిన్ వేఁడెద మిదె। సలలితముగఁ బ్రోవు మయ్య జగదాధారా! ౧౧౦.

సంపూర్ణము.

END OF
TITLE